**:: "శ్రీమద్భగవద్గీత" – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 15.11.2020 ::**

**01.** పల్లవి : ఆడరమ్మా పాడరమ్మా అందరు మీరు ।
వేడుక సంతసములు వెల్లవిరియాయను ॥ ॥ ఆడరమ్మా ॥

**02.** చరణం : కమలనాభుడు పుట్టె కంసుని మదమణచ ।
తిమిరి దేవకీదేవి దేహమందును ।
అమరులకు మునుల కభయమిచ్చె నితడు ।
కొమరె గొల్లెతలపై కోరికలు నిలిపె ॥ ॥ ఆడరమ్మా ॥

**03.** చరణం : రేయిపగలుగ చేసి రేపల్లె పెరుగజొచ్చె ।
ఆ యెడ నావుల గాచె నాదిమూలము ।
యీ యెడ లోకాలు చూపె నిట్టే తన కడుపులో ।
మాయసేసి యిందరిలో మనుజుడై నిలిచె ॥ ॥ ఆడరమ్మా ॥

**04.** చరణం : బాలలీలలు నటించి బహుదైవికము మించె ।
పాలువెన్నలు దొంగిలె పరమమూర్తి ।
తాళి భూభారమణచె ధర్మము పరిపాలించె ।
మేలిమి శ్రీ వేంకటాద్రి మీద నిట్టె నిలిచె ॥ ॥ ఆడరమ్మా ॥

- - -